తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

(టీ మీడియా అనుబంధం)

శనివారం 25 జూలై 2026

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

www.tmedia.net.in

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం

## డిగ్రీ/బీటెక్/ఎంబీవి అర్హతతో 'ఎగ్జిక్యూటివ్ ట్రైనీ' పోస్టులు




డిగ్రీ లేదా బీటెక్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు శుభవార్త. భారత ప్రభుత్వ సంస్థ - నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండిసీ) స్టీల్ లిమిటెడ్ పలు విభాగాల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ రిలీజ్ చేసింది.

**పోస్టు పేరు - ఖాళీలు :**

- ఎగ్జిక్యూటివ్ ట్రైనీ - 102 పోస్టులు (ఎస్సీ-15, ఎస్టీ-07, ఓబీసీ- 27, ఈడబ్ల్యూఎస్- 10, యూఆర్- 43)

**విభాగాల వారీగా ఖాళీలు :**

- సెరామిక్స్ - 3
- కెమికల్ - 4
- సివిల్ - 3
- కంప్యూటర్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ - 4
- ఎలక్ట్రికల్ - 22
- ఫైనాన్స్ - 7
- హ్యూమన్ రిసోర్సెస్ - 3
- ఇన్‌స్ట్రుమెంటేషన్ - 2
- మెకానికల్ - 51
- మెటలర్జీ - 3

**దరఖాస్తు చివరి తేదీ: ఆగస్టు 11, 2026.**


## ఈసారి GATE 2027లో కొత్తగా రోబోటిక్స్ పేపర్.. ఈ పరీక్ష ఎలా ఉంటుందో తెలుసా?




ప్రస్తుత గేట్ పరీక్షలో ఒక పేపర్‌గా ఉన్న టెక్స్‌టైల్ ఇంజనీరింగ్ అండ్ ఫైబర్ సైన్స్‌ను ఇంజనీరింగ్ సైన్సెస్‌లో ఒక సెక్షనల్ పేపర్‌గా మార్చారు. అంటే కొత్తగా రోబోటిక్స్ పేపర్‌ను అదనంగా చేసినా.. మొత్తం పేపర్ల సంఖ్య గతేడాదిది మార్పులాగే 30గా ఉంటుంది.

- కొత్తగా ప్రవేశపెట్టిన రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ పేపర్ కోడ్: **RA.**
- మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంట్రోల్ సిస్టమ్స్, ఆటోమేషన్ టెక్నాలజీలపై బహుళ అంశాలపై ప్రశ్నలు.
- ఈ పేపర్‌లో **85** మార్కులు ప్రశ్నలు ఉంటాయి. మిగిలిన **15** మార్కులు జనరల్ ఆప్టిట్యూడ్‌కు కేటాయిస్తారు.
- మొత్తం **100** మార్కులకు ఇతర GATE పేపర్ల మాదిరిగానే ఉంటుంది.
- కంప్యూటర్ ఆధారిత పరీక్ష (CBT) విధానం.
- వ్యవధి: 3 గంటలు.

## డిగ్రీ పరీక్షలో విద్యార్థుల మాస్ కాపీయింగ్..




డిగ్రీ రెండో సంవత్సరం పరీక్ష జరుగుతున్న సమయంలో ఇన్విజిలేటర్లే విద్యార్థులకు జవాబులు చెప్పుతున్న ఘటనను విశ్వవిద్యాలయ ఫ్లయింగ్ స్క్వాడ్' రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన జై నారాయణ్ వ్యాస్ యూనివర్సిటీ మొత్తం 93 ఆన్సర్ షీట్లను సీజ్ చేసి, సమగ్ర విచారణకు ఆదేశించింది.

- గత శనివారం (జూలై 18) ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు జైసల్మేర్ జిల్లా కజోయి గ్రామంలోని శ్రీ కరణ్సి కళాశాలలో బీఏ రెండో సంవత్సరం హిందీ సాహిత్య పరీక్ష నిర్వహించారు.
- ఈ సందర్భంగా ప్రొఫెసర్ అమన్ సింగ్, సురేన్ చౌదరి, లలిత్ భాలా, గౌరవ్ జైన్ సభ్యులుగా ఉన్న ఫ్లయింగ్ స్క్వాడ్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించింది.
- తనిఖీల్లో ఇద్దరు ఇన్విజిలేటర్లు జై కరణ్, ఓం ప్రకాశ్ పరీక్ష హాల్లో విద్యార్థులకు నేరుగా జవాబులు చెబుతూ కనిపించారని అధికారులు తెలిపారు.

సంపాదకీయం : టీ మీడియా (తెలుగు డిజిటల్) RNI Regd. No.: TG TEL/25/A3956 Printed, Published & Owned by : T MEDIA (Telugu Digital)